# స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్

## ఆంధ్రప్రదేశ్

**Rc. No. 244/R&T/Rect.1/2016** **తేదీ : 24-08-2016**

1. స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, ఆంధ్రప్రదేశ్ (ఇక మీదట SLPRB (యస్.ఎల్.పి.ఆర్.బి) గా పేర్కొనడం జరుగుతుంది) కింది పోస్టులకు ధరఖాస్తులను ఆహ్వానిస్తోంది. **ఆన్‌లైన్** ద్వారా ధరఖాస్తులు చేసేవారు వెబ్‌సైటులో (recruitment.appolice.gov.in)సూచించబడిన ప్రొఫార్మాలో మాత్రమే ధరఖాస్తులు చేయవలసి ఉంటుంది. **తేదీ 01-09-2016 ఉదయం 10 గం. నుంచి 25-09-2016 సాయంత్రం 5గం. వరకు ధరఖాస్తులు చేయవచ్చు.** ఇక్కడ సూచించబడిన వెకేన్సీలు ప్రొవిజనల్ మాత్రమే. తర్వాత ఎలాంటి ముందస్తు సూచన లేకుండా మార్పులు జరగవచ్చును. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో రిక్రూట్‌మెంటుకు సంబంధించి ఏ విషయంలో అయినా మాడిఫికేషన్లను నోటిఫై చేసే హక్కు SLPRB, A.P.కు ఉంది.

శారీరక కొలతల పరీక్ష (ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్ట్), శారిరక సామర్థ్యం పరీక్ష (ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్) సెప్టెంబర్ 2016 చివరివారంలో లేదా అక్టోబరు మొదటి వారంలో జరగవచ్చు. చివరి రాత పరీక్ష నవంబర్ 2016 మొదటి వారంలో జరగవచ్చు.

| క్రమ సంఖ్య | పోస్ట్‌కోడ్ | పోస్టు పేరు | ఖాళీలు |
|---|---|---|---|
| 01. | 15 | స్టయిపెండరీ కెడెట్ ట్రయినీ (యస్.సీ.టి) సబ్ ఇనస్పెక్టర్స్ ఆఫ్ పోలీస్ కమ్యునికేషన్స్ (స్త్రీలు, పురుషులు) | 15 |
| 02 | 17 | స్టయిపెండరీ కెడెట్ ట్రయినీ అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్స్ ఆఫ్ ఇన్ ఫింగర్‌ప్రింట్స్ బ్యూరో (స్త్రీలు, పురుషులు) | 13 |

**అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేస్తున్నప్పుడు తమ ఫోటో, సంతకం, కులధృవీకరణ పత్రం (బి.సి, యస్.సి.,యస్.టీ. అభ్యర్థులకు) జతపరచాలి (అప్‌లోడ్ చేయాలి**)

**2. పోస్టుకు సంబంధించిన రూల్స్** :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు G.O. Ms.No 315 Home (Pol.C) Department, తేదీ 13-10-1999, లోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ (స్టయిపండరీ కేడెట్ ట్రయినీ) రూల్స్, సంబంధిత సంస్కరణల ప్రకారం పోలీసు డిపార్టుమెంటులో పైన పేర్కొన్న పోస్టులకు (పోస్ట్ కోడ్ నెంబర్లు 15, 77) రిక్రూట్‌మెంట్ జరుగుతోంది.

**3. మహిళల రిజర్వేషన్లు**:

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో పోస్ట్‌కోడ్ నెం.25కు 331/3% మహిళలకు రిజర్వు చేయబడ్డాయి. అర్హతలున్న మహిళా అభ్యర్థులు లభించని పక్షంలో వారికోసం రిజర్వు చేయబడిన ఖాళీలు మరుసటి సంవత్సరానికి వాయిదా వేయడం జరగదు. ఆ కేటగిరీలో పురుష అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది. సఫీషియన్సీ సూత్రం ప్రకారం హారిజాంటల్ రిజర్వేషన్లు horizontal reservation ఇవ్వడం జరుగుతుంది. రిజర్వేషన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996లోని సంబంధిత రూల్స్ ప్రకారం మహిళల రిజర్వేషన్లు వారు ఏ వర్గానికి చెందినవారో దానికి దామాషా ప్రకారం సర్దుబాటు చేయడం జరుగుతుంది.

4. ప్రత్యేక రిజర్వేషన్లకు సంబంధించి, అంటే BC-A, BC-B, BC-C, BC-D, BCE, SC, ST and Ex.Servicemen రిజర్వేషన్లకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ 1996లోని రూల్ 22 వర్తిస్తుంది.

**5. ప్రత్యేక కేటగిరీలకు రిజర్వేషన్లు :**

ప్రత్యేక కేటగిరీలు అంటే, పోలీసు సిబ్బంది పిల్లలకు పోస్ట్‌కోడ్ నెంబర్ 15కు క్రింద ఇవ్వడిన పేరా 18లోని వివరాల ప్రకారం హారిజాంటల్ పద్ధతిలో లేదా కంపార్ట్‌మెంటల్ బేసిస్‌తో సర్దుబాటు చేయడం జరుగుతుంది. అంటే అభ్యర్థులకు ప్రత్యేక కేటగిరిలో రిజర్వేషను ఆ అభ్యర్థి ఏ వర్గానికి చెందినవాడో ఆ వర్గం రిజర్వేషనుకు దామాషాలో ఉంటుంది.

**వెనుకబడిన వర్గాలు, యస్.సీ.,యస్.టీ.లకు సంబంధించి (పేరా 6 & 7)**

6. గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు. పేరా (9) (B) (b) (i)) లోను లేదా/మరియు 'BC-E group' రిజర్వేషను లేదా బిసి–ఈ గ్రూపులోని ఏ కేటగిరికైనా రిజర్వేషను అనేది న్యాయస్థానాల్లో పెండింగులో ఉన్న కేసు తీర్పుపై ఆధారపడి ఉంటుంది. అయితే గరిష్ట వయోపరిమితిలో సడలింపు పేరా (9) (B) (b) (i)) లోను లేదా/మరియు 'BC-E group' రిజర్వేషను, బిసి–ఈ గ్రూపులోని మొదటి ఫద్నాలుగు కేటగిరీలకు, సుప్రీంకోర్టులో సివిల్ అప్పీల్స్ నెం. 2628-2637 of 2010 లో ఇవ్వబడిన ఇంటెరిమ్ ఆర్డర్ల ప్రకారం ఉంటుంది. ప్రభుత్వ ఉత్తర్వు నెం. 23, వెనుకబడిన కులాల సంక్షేమ విభాగం, తేదీ 07.07.2007, సీరియల్ నెంబరు 15లో పేర్కొనబడిన కులాలను 'OC' గా పరిగణించడం జరుగుతుంది.

**7. క్రీమీ లేయర్:**

**వెనుకబడిన వర్గాలలో క్రీమీలేయరును రిజర్వేషను సౌకర్యం నుంచి తప్పించడానికి ప్రభుత్వం G.O.Ms.No. 3, Backward Classes Welfare (C2) Department తేదీ 04-04-2006 and G.O.Ms. No. 26 Backward Classes Welfare (C) Dept., తేదీ 09.12.2013, ఉత్తర్వులలో అవసరమైన నియమనిబంధనలు పేర్కొంది. క్రీమిలేయరును గుర్తించడానికి భారత ప్రభుత్వం సూచించిన క్రయిటేరియాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వార్షిక ఆదాయ పరిమితిని రు. 6,00,000/–గా నిర్ధారించింది.**

ఎ. వెనుకబడిన కులాలు, యస్.సి., యస్.టీ.,కులాలకు చెందిన వారు వయోపరిమితిలో సడలింపు పొందాలంటే, కులధృవీకరణ పత్రం, పుట్టినతేదీ ధృవీకరణ పత్రాలను Annexure - II లో పేర్కొనబడిన ఫార్మాట్‌లో దాఖలు చేయాలి. ఋ ధృవీకరణ పత్రాలు G.O. Ms. No. 58 SW (J) Dept., తేదీ 12-05-1997 ప్రకారం తగిన రెవిన్యూ అధికారులు జారీ చేసినవి మాత్రమే చెల్లుతాయి.

బి. వెనుకబడిన కులాల్లో G.O.Ms.No. 3, Backward Classes Welfare (C2) Department, Rc. No. 247/ R&T/Rect.2/2016, తేదీ 01.09.2016, 3 of 23 తేదీ 04-04-2006 and G.O.Ms. No. 26 Backward Classes Welfare (C) Dept., తేదీ-09.12.2013 ప్రకారం నిర్వచించబడిన క్రీమీలేయరుకు చెందనివారు మాత్రమే రిజర్వేషను సౌకర్యం పొందగలరు. Annexure - III లో ఇవ్వబడిన ఫార్మాట్ ప్రకారం క్రీమీలేయరులో లేనట్లు ధృవీకరించే పత్రము, అలాగే Annexure - II ప్రకారం కులధృవీకరణ పత్రము సంబంధిత అధికారి (తహసీలుదారు) నుంచి తీసుకుని దాఖలు చేయవలసి ఉంటుంది.

సి. క్రీమీలేయరుకు చెందిన వెనుకబడిన కులాల అభ్యర్థులు వయోపరిమితిలో సడలింపు పొందడానికి అర్హులు. కాని రిజర్వేషను కోటా పొందే అర్హత లేదు. అలాంటి వారు Annexure - II ప్రకారం కులధృవీకరణ పత్రము దాఖలు చేయాలి.

8. అవసరమైన విద్యార్హతలు, వయసు, శారీరక ప్రమాణాలు, ఎంపిక ప్రక్రియ వగైరా వివరాలు కింద ఇవ్వబడ్డాయి. ఈ నోటిఫికేషనులోని సూచనలను, ఆన్‌లైన్ ధరఖాస్తులు పంపడానికి ఇవ్వబడిన సూచనలను అభ్యర్థులు శ్రద్ధగా చదవాలి.

**9. అర్హత నియమాలు:**

ఎ. (i) పోస్ట్‌కోడ్ 15లో పేర్కొన్న పోస్టులకు స్త్రీలు, పురుషులు అర్హులు

(ii) పోస్ట్‌కోడ్ 17లో పేర్కొన్న పోస్టులకు స్త్రీలు, పురుషులు అర్హులు

బి. వయోపరిమితి:

పోస్ట్‌కోడ్ నెంబర్లు 15 & 17లకు

**ఎ. సాధారణ నియమం:**

21 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి, జులై 1, 2016 నాటికి 25 సంవత్సరాల లోపు వయసున్న వ్యక్తి, పుట్టిన తేదీ జులై 2, 1991 కన్నా ముందు గానీ లేదా జులై 1, 1995 తర్వాత కాని లేని వ్యక్తి.

**2. వయోపరిమితి సడలింపు**

పైన పేర్కొన్న గరిష్ఠ వయోపరిమితిని క్రింది సందర్భాలలో సడలించడం జరుగుతుంది.

(i) అభ్యర్థి వెనుకబడిన కులాలకు, యస్.సి., యస్.టి. కులాలకు చెందినవారైతే గరిష్ఠ వయోపరిమితి సడలింపు ఐదేళ్ళు.

(ii) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగి అయితే రెగ్యులర్ సర్వీసు కాలం గరిష్ఠంగా ఐదేళ్ళ వరకు సడలింపుగా పరిగణించబడుతుంది. అయితే ఏ.పి.ట్రాన్స్‌కో, డిస్కమ్, ఏ.పి.జెన్‌కో, ఏపియస్ ఆర్‌టీసీ, కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, స్థానికసంస్థలు మొదలైన వాటిలో పనిచేసే ఉద్యోగులకు ఈ సడలింపు వర్తించదు.

(iii) భారతసైన్యం, నౌకాదళం, ఎయిర్‌ఫోర్సుల్లో పనిచేసిన వారికి సర్వీసుతోపాటు అదనంగా మూడేళ్ళ వయోపరిమితి సడలింపు లభిస్తుంది.

(iv) ఎన్‌సీసీలో కాడెట్ కార్ప్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా కనీసం 6 నెలలు ఫుల్‌టైమ్ పనిచేసి ఉన్న వ్యక్తికి అతని సర్వీసుతో పాటు మూడు సంవత్సరాల కాలం వయోపరిమితి సడలింపు లభిస్తుంది.

(v) స్టేట్ సెన్సస్ డిపార్టుమెంటులో తాత్కాలిక ఉద్యోగిగా కనీసం 6 నెలల కాలం 1991లో పనిచేసి బయటికి వచ్చిన వ్యక్తికి  మూడేళ్ళ వయోపరిమితి లభిస్తుంది.

**పైన పేర్కొన్న సడలింపులు మినహా మరేలాంటి మినహాయింపులు వయోపరిమితి విషయంలో వర్తించవు.**

**గమనిక:** సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ (యస్‌యస్‌సి), మెట్రిక్యులేషన్, లేదా తత్సమానమైన పరీక్షలో పేర్కొనబడిన పుట్టినతేదీయే అధికారికంగా SLPRB, AP గుర్తిస్తుంది. మరెలాంటి పుట్టినతేదీ పత్రాలైనా, ఉదాహరణకు జాతకాలు, అఫిడవిట్లు, మునిసిపల్ కార్పోరేషను నుంచి పత్రాలు, సర్వీసు రికార్డులు ఏవీ చెల్లవు.

## 10. కనీస విద్యార్హతలు

(a) **పోస్ట్‌కోడ్ నెం.15కు కనీస విద్యార్హతలు**

అభ్యర్థి జుల్1, 2016 నాటికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఇంజనీరింగ్ లేదా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లేదా కంప్యూటర్ ఇంజనీరింగ్ లేదా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా స్పెషల్ డిప్లమా కోర్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ విత్ స్పెషలైజేషన్ ఇన్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్‌లో డిప్లమా / బి.టెక్ పట్టాను ఏదన్నా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రయినింగ్ నుంచి పొంది ఉండాలి. లేదా బి.ఎస్.సి (ఎలక్ట్రానిక్స్) మూడేళ్ళ డిగ్రీ చేసి ఉండాలి. లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై విద్యార్హతలకు సమానమైనదిగా గుర్తించిన విద్యార్హత కలిగి ఉండాలి.

**(ii) పోస్ట్‌కోడ్ నెం.17కు కనీస విద్యార్హతలు**

ఎ. అభ్యర్థి జులై1, 2016 నాటికి కంప్యూటర్ సైన్సులో డిగ్రీ లేదా కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్జక్టులుగా భారతదేశంలోని ఏదన్నా యూనివర్సిటీ డిగ్రీ కలిగి ఉండాలి. కేంద్రప్రభుత్వ చట్టంద్వారా లేదా రాష్ట్రప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పాటైన విశ్వవిద్యాలయం డిగ్రీ కలిగి ఉండాలి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ గుర్తింపు పొందినదై ఉండాలి.

**గమనిక :** పైన పేర్కొన్న విద్యార్హతల కన్నా అధికమైన విద్యార్హతలున్న వారిని కూడా ఎంపికకు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుంది. వారిని కూడా పైన పేర్కొన్న విద్యార్హతలు గలవారితో సమానంగానే పరిగణించడం జరుగుతుంది.

**11. శారీరక ప్రమాణాలు**

**అభ్యర్థులు క్రింది శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి**

**పోస్ట్‌కోడ్ నెంబర్లు 15, 77**

**పురుషులు**

ఎ. ఎత్తు : 162 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 84 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 4సెం.మీలు పెరగాలి.

**స్త్రీలు**

ఎ. ఎత్తు : 152.5 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. బరువు : 40 కిలోలకు తక్కువ ఉండరాదు

**గమనిక:** యస్.టీ.కులాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఆదివాసీ అభ్యర్థులు కింది ప్రమాణాలు ఉంటే చాలు:

పోస్టుకోడ్ నెంబర్లు 15, 17లకు

**పురుషులు :**

ఎ. ఎత్తు : 160 సెం.మీలకు తక్కువ ఉండరాదు.

బి. ఛాతీ : ఊపిరి పీల్చినప్పుడు 80 సెం.మీలకు తక్కువ ఉండరాదు. ఊపిరి పీల్చినప్పుడు కనీసం 3సెం.మీలు పెరగాలి.

**స్త్రీలు**

ఎ. ఎత్తు : 150 సెం.మీ.కు తక్కువ ఉండరాదు.

బి. బరువు : 38 కిలోలకు తక్కువ ఉండరాదు

**12. వైద్య ప్రమాణాలు:**

ఎ. కంటి చూపు : ఎంపికకు కంటిచూపు ప్రమాణాలు కిందివిధంగా ఉండాలి.

**i)**

| | | కుడి కన్ను | ఎడమకన్ను |
|---|---|---|---|
| (i) | దూరపు చూపు | 6/6 | 6/6 |
| (ii) | దగ్గరి చూపు | 0/5 | 0/5 |

**ii)**ప్రతి కన్నులోను పూర్తి ఫీల్డ్ విజన్ ఉండాలి.

**iii)**కలర్ బ్లయిండ్‌నెస్, మెల్ల, లేదా కంటికి, కనురెప్పలకు సంబంధించిన మరేదైనా వైకల్యం అనర్హతగా పరిగణించబడుతుంది.

బి. అభ్యర్థి దృఢమైన ఆరోగ్యం కలిగి ఉండాలి. ఎలాంటి వైకల్యమూ ఉండరాదు. ఎలాంటి లోపము ఉన్నా అనర్హతగా పరిగణించబడుతుంది.

సి. కింది లోపాలు లేదా వ్యాధులున్న వారు ఈ ఉద్యోగాలకు అర్హులు కాదు.

i) శారీరకంగా వికలాంగులు

ii) మోకాళ్ళు తగిలేవారు (Knocking-knees), ఎదురొమ్ము ఉబ్బెత్తుగా ఉన్నవారు (pigeon chest), పాదాలు చదునుగా ఉన్నవారు (flat foot), అనారోగ్య సిరలు (Vericose veins), కాలిబొటనవేలు వంగినవారు (Hammer toes), కాలుచేతులు విరిగిన వారు, దంతక్షయం ఉన్నవారు, నత్తి, పాక్షిక చెవుడు, అసాధారణ మానసిక ప్రవృత్తి కలిగిన వారు

**గమనిక :** అభ్యర్థులు ధరఖాస్తు చేయడానికి ముందే **సివిల్ సర్జను** ద్వారా పరీక్షలు చేయించుకుంటే మంచిది. అవసరమైన శారీరక, వైద్య ప్రమాణాలున్నదీ లేనిదీ ముందుగానే తెలుసుకుంటే నిరశకు గురయ్యే పరిస్థితి ఉండదు.

**13. రుసుము**

ఎ. ఓ.సి., బి.సి.లకు నిర్ధారిత రుసుము రు.600/- (ఆరువందల రూపాయలు మాత్రమే). యస్.సి.,యస్.టీ. లకు నిర్ధారిత రుసుము రు. 300/- (మూడు వందల రూపాయలు మాత్రమే). ధరఖాస్తు ప్రాసెసింగ్ కోసము, పరీక్షల కోసము ఈ రుసుము చెల్లించవలసి ఉంటుంది.

**బి. రుసుము చెల్లించే పద్ధతి:**

**స్టెప్ 1 :** అభ్యర్థి ఏదైనా మీ సేవా/ఏ.పి.ఆన్‌లైన్/టి.యస్.ఆన్‌లైన్ కేంద్రానికి వెళ్ళాలి. తన మౌలిక వ్యక్తిగత వివరాలు అంటే పేరు, తండ్రిపేరు, పుట్టినతేదీ, మొబైల్ నెంబరు, కులం, యస్‌యస్‌సీ లేదా దానికి సమానమైన పరీక్ష హాల్ టిక్కట్టు నెంబరు తదితర వివరాలు తెలియజేసి నిర్ధారిత రుసుము చెల్లించాలి. రిక్రూట్‌మెంట్ నోటిఫికేషను ఫీజును చైర్మన్, స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, ఆంధ్రప్రదేశ్ పేర Rc. No. 244/R&T/Rect.1/2016 నోటిఫికేషన్ కోసమని తెలియజేస్తూ చెల్లించాలి.

**స్టెప్ 2 :** మీ సేవా/ ఏ.పి.ఆన్‌లైన్/ టి.యస్.ఆన్‌లైన్ నుంచి రుసుము చెల్లించిన రసీదు తీసుకున్న తర్వాత వెబ్‌సైట్ recruitment.appolice.gov.in ఓపెన్ చేయాలి. వెబ్‌సైటులో ఆన్‌లైన్ అప్లికేషను దాఖలు చేయాలి. ఫీజు చెల్లించిన తర్వాత ఆన్‌లైన్ అప్లికేషను ఫారం పంపకపోతే అలాంటి కేసులను ఎలాంటి నోటీసు లేకుండా తిరస్కరించడం జరుగుతుంది. ఒకసారి చెల్లించిన ఫీజు వెనక్కి ఇవ్వడం జరగదు.

14. ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయాలనుకునేవారు ఒక ధరఖాస్తు పంపితే చాలు.

15. **తేదీ 25.09.2016 సాయంత్రం 5గం.ల** తర్వాత దాఖలు చేసిన అప్లికేషన్లు స్వీకరించబడవు. అసంపూర్ణంగా ఉన్న అప్లికేషన్లు స్వీకరించబడవు.

**16. అభ్యర్థులు తమ యోగ్యతను నిర్ధారించుకోవాలి:** అభ్యర్థులు తమ యోగ్యతలను ముందుగానే నిర్ధారించుకోవాలి. అన్ని అర్హతలు ఉన్నదీ లేనిదీ చూసుకోవాలి. నిర్ధారిత అర్హతా ప్రమాణాల ప్రకారమే అన్ని దశలలోను ఎంపిక జరుగుతుంది.

**కేవలం అడ్మిట్ కార్డు లేదా హాల్ టిక్కట్టు పొందినంత మాత్రాన బోర్డు వారి అభ్యర్థిత్వాన్ని స్వీకరించి ఎంపిక చేసిందని భావించరాదు.**

**ఒరిజినల్ సర్టిఫికేట్లను వెరిఫై చేయడం ద్వారా విద్యార్హతల ప్రమాణాలను బోర్డు నిర్ధారించుకుంటుంది. అభ్యర్థి ఫైనల్ క్వాలిఫికేషన్ ముగిసిన తర్వాత ఈ వెరిఫికేషన్ జరుగుతుంది.**

**17. ఎంపిక ప్రక్రియ :** ఎంపిక ప్రక్రియ కిందివిధంగా ఉంటుంది.

**ఎ. ప్రిలిమినరీ సెలక్షన్ టెస్టు :**

పోస్ట్‌కోడ్ నెం 15కు, 17కు ప్రిలిమినరీ సెలక్షన్ టెస్టు ఏదీ లేదు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషను ముగిసిన తర్వాత అభ్యర్థి తన సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం, శారీరక ప్రమాణాల పరీక్షల కోసం రిపోర్టు చేయాలి. హాల్ టిక్కట్టుపై ఈ వివరాలు ఉంటాయి. ఇది విజయవాడ / గుంటూరులలో జరుగుతుంది. హాల్ టిక్కట్టుపై పరీక్ష ఎప్పుడు ఎక్కడ జరుగుతుందన్న వివరాలు ఉంటాయి. ఆన్‌లైన్ అప్లికేషను దాఖలు చేసిన తర్వాత హాల్‌టిక్కట్టు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**బి. శారీరక ప్రమాణాల టెస్టు (ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు)**

పైన పేరా 11లో శారీరక ప్రమాణాలు చెప్పబడ్డాయి. ꠰

**సి. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టు :**

పై పరీక్షల్లో నెగ్గినవారు తర్వాత 1600 మీటర్ల (ఒకమైలు) పరుగులో పాల్గొనాలి. ఇది క్వాలిఫయింగ్ పరీక్ష

పురుష అభ్యర్థులు 10 నిముషాలు లేదా అంతకన్నా తక్కువ సమయంలో పరుగు పూర్తి చేయాలి.

మహిళా అభ్యర్థులు 12 నిముషాల 30 సెకన్లు లేదా అంతకన్నా తక్కువ సమయంలో పరుగు పూర్తి చేయాలి.

**డి. చివరి రాత పరీక్ష**

పైన పేర్కొన్న శారీరకప్రమాణాల పరీక్ష, శారీరక సామర్థ్యం పరీక్షలలో నెగ్గినవారు చివరి రాతపరీక్షకు (మూడుగంటలు)హాజరు కావలసి ఉంటుంది. పరీక్షకు సంబంధించిన సిలబస్ Annexure - Iలో ఇవ్వబడింది. పరీక్ష ఎక్కడ ఎప్పుడు జరుగుతుందన్నది అభ్యర్థులకు తెలియజేయడం జరుగుతుంది.

| **పేపరు** | **సబ్జక్టు** | **మార్కులు** |
|---|---|---|
| పేపర్ I | ఇంగ్లీసు (డిస్క్రిప్టివ్ పరీక్ష) | 100 |
| పేపర్ II | అంకగణితం, టెస్ట్ ఆఫ్ రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ (ఆబ్జక్టివ్ టెస్ట్) 200 ప్రశ్నలు | 100 |
| పేపర్ III | టెక్నికల్ పేపర్ (ఆబ్జెక్టివ్ టెస్టు) 200 ప్రశ్నలు | 200 |

**గమనిక : 1.** అభ్యర్థి ప్రతి పరీక్షలో ఉత్తీర్ణుడు కావడానికి కనీసం ఓ.సీ.అయితే 40% మార్కులు పొందవలసి ఉంటుంది. బి.సి. అభ్యర్థులు 35%, యస్.సి., యస్.టీ., మాజీ సైనికులు 30% మార్కులు సాధించవలసి ఉంటుంది.

2. పేపర్ వన్ కేవలం క్వాలిఫైంగ్ పరీక్ష. పేపర్ టు, పేపర్ త్రీలలో మంచి మార్కులు వచ్చినా పేపర్ వన్‌లో ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైన కనీస మార్కులు సాధించలేని అభ్యర్థులను ఎంపిక ప్రక్రియలో తీసుకోవడం జరగదు. అలాగే పేపర్ వన్‌లో వచ్చిన మార్కులు ఫైనల్ పరీక్షలో పరిగణనకు రావు.

3. పైన పేర్కొన్న పేపర్ వన్‌లో సబ్జెక్టివ్, ఆబ్జెక్టివ్ ప్రశ్నలు కలిసి ఉంటాయి. బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నుతో ప్రశ్నలకు జవాబులు రాయాలి.

4. పేపర్ టు, పేపర్ త్రీ పరీక్షల్లో అబ్జెక్టివ్ టైపు ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. OMR ఆన్సర్ షీటుపై అభ్యర్థులు జవాబులు రాయాలి. బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నుతో మాత్రమే రాయాలి. అభ్యర్థులు తమతో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలి.

5. పేపర్ టు, పేపర్ త్రీ పరీక్షలను కంప్యూటర్ బేసెడ్ పరీక్షలుగా నిర్వహించే అవకాశం కూడా ఉంది. కాబట్టి అభ్యర్థులు అందుకు సిద్ధంగా ఉండాలి.

**ఇ. సెలెక్షన్**

అభ్యర్థి ఎంపిక అనేది కేవలం మెరిట్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో నెగ్గి, ఫైనల్ రాతపరీక్షకు హాజరైన అభ్యర్థి (పేపర్ టూ, పేపర్ త్రీ) (మూడువందల మార్కులు) ఎన్ని మార్కులు స్కోరు చేశాడన్నదే ఎంపికకు ప్రమాణం అవుతుంది. "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ (ఆర్గనైజేషన్ ఆఫ్ లోకల్ కేడర్స్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్) ఆర్డరు, 1975" స్థానిక అభ్యర్థులకు రిజర్వేషన్ రూలు పోస్టుకోడ్ 15, 17లకు వర్తించదు

**ఎఫ్. ప్రాధాన్యతలు:** ఒక కేటగిరిలో ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది అభ్యర్థులు సమానమైన మార్కులు పొందితే, వయసులో పెద్ద అయిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

**18. ప్రత్యేక కేటగిరీలకు స్పెషల్ రిప్రజంటేషన్:**

క్రింది ప్రత్యేక కేటగిరీలకు స్పెషల్ రిప్రజంటేషన్ కేవలం **ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్థానికులకు మాత్రమే వర్తిస్తుంది**

ఎ.స్పెషల్ కేటగిరిలో కోటాలు: పోలీసు సిబ్బంది పిల్లలకు 2%

**బి. స్పెషల్ కేటగిరిలలో రిజర్వేషన్లకు క్రింది నియమనిబంధనలు వర్తిస్తాయి.**

పోలీసు సిబ్బంది పిల్లలు: ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో పనిచేస్తున్న సిబ్బందిలో ఇనస్పెక్టరు ర్యాంకు వరకు ఉన్న సిబ్బంది పిల్లలు, ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగంలో పనిచేసిన రిటైర్ అయిన లేదా చనిపోయిన సిబ్బందిలో ఇనస్పెక్టరు ర్యాంకు వరకు ఉన్న సిబ్బంది పిల్లలు ఈ కేటగిరికిందికి వస్తారు.

**గమనిక :** కంపల్సరీ రిటైర్‌మెంటు పొందినవారు, తొలగించబడినవారు, డిస్‌మిస్ చేయబడినవారి పిల్లలకు ఈ కేటగిరీ కింద రిజర్వేషన్ వర్తించదు.

**గమనిక:**

పోలీసు సిబ్బంది సంతానంగా రిజర్వేషన్ కోరేవారు పై నియమనిబంధనలకు తగినవిధంగా ఉండాలి. అవసరమైన సర్టిఫికేట్లు annexure IV and V ప్రకారం దాఖలు చేయాలి. పోలీసు సిబ్బంది సంతానానికి సంబంధించిన సర్టిఫికేటులను నోటిఫికేషన్ తేదీ రోజున అంటే **24-08-2016** లేదా ఆ తర్వాత తగిన అధికారుల నుంచి పొంది ఉండాలి. **ఈ తేదీ కన్నా ముందు పొందిన సర్టిఫికేట్లు స్వీకరించబడవు.**

19. మాజీ సైనికుల కోటా క్రింద రిజర్వేషన్ కోరుతున్నవారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్‌లోని రూల్ 2 (16)కు అనుగుణంగా ఉండాలి. సంబంధిత అధికారుల నుంచి సర్టిఫికేట్లు దాఖలు చేయాలి.

20. అభ్యర్థుల ఎంపిక ప్రొవిజినల్ మాత్రమే. ఒరిజినల్ సర్టిఫికేట్ల వెరిఫికేషన్ తర్వాత, యాంటిసిడెంట్ వెరిఫికేషన్, వైద్యపరీక్షల తర్వాత మాత్రమే ఫైనల్ అవుతుంది.

**21. యాంటిసిడెంట్ వెరిఫికేషన్:** అభ్యర్థి నడవడి, గతచరిత్ర ఎంపికకు తగినవిధంగా ఉందని సెలెక్షన్ అథారిటీ, అప్పాయింటింగ్ అథారిటీ సంతృప్తి పడనంతవరకు అభ్యర్థి డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా ఏ ఉద్యోగమైనా పొందే అర్హత లభించదు.

**అప్పాయింట్‌మెంట్‌కు అనర్హతలు:**

క్రింది అభ్యర్థులు నియమనిబంధనల ప్రకారం ఎంపికకు, అప్పాయింట్‌మెంట్‌కు అనర్హులు.

1. మౌలిక వాస్తవాలను దాచిపెట్టడం (అప్లికేషను ఫారంలో కాని, ఎటెస్టేషన్ ఫారంలో కాని)
2. అభ్యర్థి స్వయంగా తానే లేదా తన మిత్రులు, బంధువుల ద్వారా గాని అధికారుల నుంచి లేదా అనధికారుల నుంచి బయటి ఒత్తిడి, మద్దతు ద్వారా తన ఎంపికకోసం ప్రయత్నిస్తే
3. అభ్యర్థి (ఎ) జీవితభాగస్వామి బతికి ఉన్న మరొకరితో వివాహ ఒప్పందాన్ని చేసుకుంటే, (బి) జీవితభాగస్వామి బతికి ఉండగానే మరొకరిని వివాహం చేసుకుంటే, అయితే ఆ అభ్యర్థి విషయంలో పర్సనల్ లా ప్రకారం అలా చేయడం అనుమతించబడిందని, రాష్ట్రప్రభుత్వం సంతృప్తి చెందితే, ఈ రూలు నుంచి మినహాయింపు ఇస్తే తప్ప అనర్హుడిగా పరిగణించబడతాడు.
4. రాష్ట్ర లేదా కేంద్ర సర్వీసుల నుంచి డిస్మిస్ చేయబడిన వ్యక్తి లేదా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ సంస్థలలో డిస్మిస్ కాబడిన వ్యక్తి లేదా స్థానికసంస్థలలో లేదా మరో అథారిటీలో డిస్మిస్ కాబడిన వ్యక్తి అనర్హుడు.
5. న్యాయస్థానంలో దోషిగా శిక్షపడిన వ్యక్తి అనర్హుడు
6. నైతికత రీత్యా పతనాన్ని సూచించే ఎలాంటి నేరంలోఅయిన ప్రమేయం ఉన్న వ్యక్తి అనర్హుడు.

22. అభ్యర్థి ఇచ్చిన ఏ సమాచారమైనా అబద్ధమని, సరిగాలేదని ఎప్పుడైనా తెలిస్తే, బయటపడితే, లేదా అతను అనర్హుడన్నది ఎప్పుడైనా, అప్పాయింట్‌మెంట్ తర్వాతైనా బయటపడితే వెంటనే, ముందస్తు నోటీసు లేకుండా అప్పాయింట్‌మెంట్ అథారిటీ అతన్ని సర్వీసుల నుంచి తొలగించడం జరుగుతుంది.

**23. మౌలికవాస్తవాలను దాచిపెట్టడం, ఎటెస్టెషన్ ఫారంలో (ప్రొవిజినల్‌గా సెలెక్టయిన అభ్యర్థికి ఈ ఫారం ఇవ్వబడుతుంది) వాస్తవాలను దాచిపెట్టడం వల్ల అభ్యర్థి అప్పాయింట్‌మెంట్‌కు అనర్హుడిగా పరిగణించబడతాడు. అభ్యర్థి అందజేసిన సమాచారం అబద్ధమని, లేదా సరిగా లేదని బయటపడినా, అప్పాయింట్‌మెంట్ తర్వాతైనా గాని అనర్హత ఏదన్నా తెలిసినా అతను / ఆమె వెంటనే ముందస్తు నోటీసు లేకుండా సర్వీసుల నుంచి తొలగించబడతారు.**

**24. స్టయిపెండ్ & అలవెన్స్ :** సంస్థాగత శిక్షణా కాలంలో (రెగ్యులర్ అయినా ఎక్స్‌టెండ్ అయినా) ప్రభుత్వం సమయానుగతంగా నిర్ధారించిన స్టయిపెండ్ అభ్యర్థి పొందవచ్చు. శిక్షణ జయప్రదంగా పూర్తి చేసిన తర్వాత కింద పేరా 25లో పేర్కొన్న ప్రకారం రెగ్యులర్ పే స్కేలుతో అప్పాయింట్‌మెంట్ పొందుతారు.

**25. పేస్కేలు :** పోస్ట్‌కోడ్ నెంబర్ 15: రు.28940 – 78910/-

పోస్ట్‌కోడ్ నెంబర్ 17 : రు. 23100 - 67990/-

01-09-2004 తర్వాత అప్పాయింట్‌మెంట్ జరిగిన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్ **రివైజెడ్ పెన్షన్ రూల్స్ 1980 ప్రకారం పెన్షన్ స్కీము వారికి వర్తించదు.**

26. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఏ పోస్టుకైనా ప్రొవిజినల్ ఎంపిక జరిగిన అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంటు/ ఇతర రాష్ట్రప్రభుత్వాలు/ కేంద్రప్రభుత్వం/ ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగి అయితే ఆ సర్వీసు నుంచి రిలీఫ్ లేదా రాజీనామా తర్వాత మాత్రమే శిక్షణలో చేరగలడు.

**27. అటెస్టేషన్ ఫారములు లేదా సంబంధిత పత్రాలు లేదా వైద్యపరీక్షకు హాజరుకావడం లేదా శిక్షణలో చేరడానికి కాలవ్యవధి**

నోటిఫికేషనులో పేర్కొన్న ఏ పోస్టుకైనా ప్రొవిజినల్ ఎంపిక పూర్తయిన అభ్యర్థి ఒక అటెస్టేషన్ ఫారం దాఖలు చేయవలసి ఉంటుంది. దానితో పాటు మరికొన్ని సంబంధిత పత్రాలు దాఖలు చేయాలి. వైద్యపరీక్షకు నిర్ధారిత తేదీలలో హాజరు కావాలి. శిక్షణకు అర్హుడిగా ఎంపికైన అభ్యర్థి నిర్ధారిత తేదీలో శిక్షణకు హాజరుకావాలి. సమయానికి హాజరు కాలేని అభ్యర్థి, అవసరమైన

పత్రాలు దాఖలు చేయడంలో విఫలమైన అభ్యర్థి, వైద్యపరీక్షకు హాజరుకాలేని అభ్యర్థి, సమయానికి శిక్షణకు హాజరు కాలేని అభ్యర్థి ఎంపిక ముందస్తు నోటీసు లేకుండా రద్దు కావచ్చు.

**28. శారీరక ప్రమాణాల పరీక్ష సమయంలో అభ్యర్థి తీసుకురావలసిన సర్టిఫికేట్లు :** శారీరక ప్రమాణాల పరీక్ష సమయంలో అభ్యర్థి వ్యక్తిగతంగా క్రింది సర్టిఫికేట్లు ఒరిజినల్స్‌తో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు కూడా తీసుకురావాలి. జిరాక్స్ కాపీలు గెజిటెడ్ అధికారితో తగినవిధంగా అటెస్ట్ చేయించుకుని తేవాలి. ఫిజికల్ మెజర్‌మెంట్స్ టెస్టు, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుల సందర్భంగా ఈ సర్టిఫికేట్లు తీసుకురావడం తప్పనిసరి. లేనిపక్షంలో అభ్యర్థిని తిరస్కరించడం జరుగుతుంది.

ఎ. సెకండరీ స్కూలు/ మెట్రిక్యులేషన్ సర్టిఫికేటు. లేదా పుట్టినతేదీతో ఉన్న తత్సమాన పరీక్షల సర్టిఫికేటు.

బి. విద్యార్హతలు:

**(i) పోస్ట్‌కోడ్ నెం.15కు కనీస విద్యార్హతలు**

అభ్యర్థి జుల్1, 2016 నాటికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఇంజనీరింగ్ లేదా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లేదా కంప్యూటర్ ఇంజనీరింగ్ లేదా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా స్పెషల్ డిప్లమా కోర్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ విత్ స్పెషలైజేషన్ ఇన్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్‌లో డిప్లమా / బి.టెక్ పట్టాను ఏదన్నా స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రయినింగ్ నుంచి పొంది ఉండాలి. లేదా బి.ఎస్.సి (ఎలక్ట్రానిక్స్) మూడేళ్ళ డిగ్రీ చేసి ఉండాలి. లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై విద్యార్హతలకు సమానమైనదిగా గుర్తించిన విద్యార్హత కలిగి ఉండాలి.

**(ii) పోస్ట్‌కోడ్ నెం.17కు కనీస విద్యార్హతలు**

ఎ. అభ్యర్థి జులై1, 2016 నాటికి కంప్యూటర్ సైన్సులో డిగ్రీ లేదా కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్జక్టులుగా భారతదేశంలోని ఏదన్నా యూనివర్శిటీ డిగ్రీ కలిగి ఉండాలి. కేంద్రప్రభుత్వ చట్టంద్వారా లేదా రాష్ట్రప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పాటైన విశ్వవిద్యాలయం డిగ్రీ కలిగి ఉండాలి. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ గుర్తింపు పొందినదై ఉండాలి.

సి. బ్యాక్‌వార్డ్ క్లాసెస్ క్రింద రిజర్వేషన్లను కోరే బి.సి. అభ్యర్థులు తాజా కులధృవీకరణ పత్రం, పుట్టినతేదీ ధృవీకరణ పత్రం, క్రీమీలేయరుకు చెందనివారుగా ధృవీకరించే పత్రాలను సంబంధిత రెవిన్యూ అధికారుల నుంచి తీసుకుని దాఖలు చేయాలి.

డి. యస్.సి.,యస్.టీ. విభాగాల క్రింద రిజర్వేషన్లు, వయోపరిమితి సడలింపు కోరే యస్.సి.,యస్.టీ., అభ్యర్థులు తాజా కులధృవీకరణ పత్రం, పుట్టినతేదీ ధృవీకరణ పత్రాలను సంబంధిత రెవిన్యూ అధికారుల నుంచి తీసుకుని దాఖలు చేయాలి.

ఇ. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు/ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సుల మాజీ సైనికోద్యోగులు/ ఎన్‌సీసీ ఇన్‌స్ట్రక్టర్లు/ రాష్ట్ర సెన్సస్ డిపార్టుమెంటులో 1991లో పనిచేసి రిట్రెంచ్ అయినవారు వయోపరిమితిలో సడలింపు కోసం సంబంధిత అధికారుల నుంచి సర్టిఫికేట్లు దాఖలు చేయాలి.

ఎఫ్. ఏజన్సీ ఏరియాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్, ఆదివాసీ తెగలకు చెందిన అభ్యర్థులు శారీరకప్రమాణాల్లో సడలింపు, రిజర్వేషన్లు కోరుతున్నవారు సంబంధిత అధికారుల నుంచి ఏజన్సీ ఏరియాలో నివాసధృవీకరణ పత్రం తీసుకుని దాఖలు చేయాలి.

జి. సిపిపి (పోలీసు సిబ్బంది పిల్లలకు) సర్టిఫికేటు అవసరం మేరకు దాఖలు చేయాలి.

హెచ్. మాజీసైనికోద్యోగి సర్టిఫికేటు/ ఎన్‌సీసీ – ఏ,బి,సి సర్టిఫికేటు వగైరా అవసరం మేరకు దాఖలు చేయాలి.

29. నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ, ఎంపికలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే సర్వహక్కులు SLPRB, A.P. కు ఉన్నాయి. అన్ని విషయాల్లోను SLPRB, A.P. నిర్ణయమే తుది నిర్ణయం. అనివార్య కారణాల వల్ల SLPRB, A.P. పరీక్షల నిర్వహణలోను, షెడ్యూల్‌లోను ఎప్పుడైనా మార్పులు చేయవచ్చును. అలాంటి మార్పులను అభ్యర్థికి తెలియజేయడానికి అన్ని ప్రయత్నాలు జరుగుతాయి. అయితే అభ్యర్థులు కూడా వెబ్‌సైట్ క్రమంతప్పకుండా చూస్తూ ఉండాలని, వార్తపత్రికలు, టీవీ ఇతర మీడియాలో జారీ అయ్యే నోటిఫికేషన్లను చూడాలని కోరుతున్నాం.

అతుల్‌సింగ్, ఐపియస్.

చైర్మన్

స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, ఆంధ్రప్రదేశ్

# అనుబంధం 1
# ANNEXURE - I
# రాతపరీక్షకు సిలబస్

**a) For the Post Code No. 15**

**PAPER I: ENGLISH (DESCRIPTIVE TYPE)**

The candidate's understanding of the English language, its correct usage and his writing ability would be tested. Questions on short essay, comprehension, précis, letter writing, paragraph writing / report writing, translation from English to Telugu etc. would be included

**PAPER II: ARITHMETIC & TEST OF REASONING / MENTAL ABILITY (OBJECTIVE TYPE) (200 QUESTIONS)**

**Arithmetic:** It will include questions on problems relating to number system, simple interest, compound interest, ratio & proportion, average, percentage, profit & loss, time & work, work & wages, time & distance, clocks & calendars, partnership, mensuration etc.

**Test of Reasoning:** It will include questions of both verbal & non-verbal type and include question on analogies, similarities and differences, spatial visualisation, spatial orientation, problem solving, analysis, judgment, decision making, visual memory etc

**PAPER III: TECHNICAL PAPER (OBJECTIVE TYPE) (200 QUESTIONS)**

**1. Materials and Components:** Structure of properties of Electronic Engineering, materials, conductors, semiconductors and insulators, magnetic, ferroelectric, piezoelectric, ceramic, optical and superconducting materials. Passive components and characteristics, Resistors, Capacitors and Inductors; Ferrites, Quartz crystal, Ceramic resonators, Electromagnetic and Electromechanical components.

**2. Physical Electronics, Electron Devices and ICs :** Different types of diodes and their characteristics, Bipolar junction transistors, Field transistors, Field effect transistors, power switching devices like SCRs, CTOs, power MOSFETs Basics of ICs-bipolar, MOS and CMOS types, Basics of Opto- Electronics

**3. Network Theory :** Network analysis techniques; Network theorem, transient and steady state sinusoidal response, Transmission criteria: delay and rise time Elmore's and other definition, effect of cascading. Elements of network synthesis.

**4. Electromagnetic Theory :** Transmission lines; basic theory, standing waves, matching applications, microstrip lines; Basics of wave guides and resonators; Elements of antenna theory.

**5. Electronic Measurements and Instrumentation :** Basic concepts, standards and error analysis; Measurements of basic electrical quantities and parameters; Electronic measuring instruments and their principles of working; analog and digital comparition, characteristics, applications. Transducers; Electronic measurements of non-electrical quantities like temperature, pressure, humidity etc. Basics of telemetry for industrial use.

**6. Power Electronics :** Power Semiconductor devices, Thyristor, Power transistor, MOSFETs Characteristics and operation, AC to DC convertors; 1 – phase and 3 phase DC to DC convertors, AC regulators, Thyristor controlled reactors, switched capacitor networks, Invertors; Single-phase and 3 phase, Pulse width modulation, Sinusoidal modulation with uniform sampling, Switched mode power supplies.

**7. Analog Electronic Circuits :** Transistor biasing and stabilization, small signal analysis, Power amplifiers, Frequency response, Wide band techniques, Feedback amplifiers, Tuned amplifiers, Oscillators, Rectifiers and Power supplies, Operational Amplifier, other linear integrated circuits and applications, Pulse shaping circuits and waveform generators.

**8. Digital Electronic Circuits :** Transistors as a switching element; Boolean algebra; simplification of Boolean functions; Karnaught Map and applications; IC logic gates and their characteristics; IC logic families; DTL, TTL, ECL, NMOS, PMOS and CMOS gates and their comparison; Combinational logic circuits; Half adder; full adder, Digital Comparator; Multiplexer De-multiplexer; ROM and their applications; Flip-flops, R-S, JK, D and T flip-flops; Different types of counters and registers; waveform generators; A/D and D/G convertors; Semiconductor memories.

**9. Communication Systems and antennas:** Basic information theory, Modulation and detection in analogue and digital systems, Sampling and data reconstruction, Quantization & Coding, time division and frequency division multiplexing, Equalisation, Optical Communication; in free space & fiber optic; frequency spectrum analysis, Propagation of signals at HF, VHF, UHF and microwave frequency; Satellite communication, and Mobile communications. Antennas, applications, cellular and PCS antennas.

**10. Microwave Engineering :** Microwave tubes and solid state devices, Microwave generation and amplifiers, Wave guides and other Microwave Components and Circuits, Micro-strip circuits, Microwave antennas, Microwave measurements, Masers Lasers Microwave propagation. Microwave Communication Systems- terrestrial and satellite based.

**11. Computer Engineering :** Number Systems; Data representation, Programming; Elements of a high level programming languages, use of basic data structures, Fundamentals of computer architecture processor design, Control unit design, Memory organization, I/O system organization, Personal computer and their typical uses. Mother board peripherals, accessories, windows operating system, PC assembly and software installation, processor management, storage management, file systems, networking & LAN, basics of WAN, WAN protocols, networking management, system administration, web applications. Data structures using C, data base management concepts of SQL, schema objects, Programming Languages C,C++, Visual basics

**12. Microprocessors:** Microprocessor Architecture-Instruction set and simple assembly, language programming, Interfacing for memory and I/C, Applications of Microprocessor in Telecommunications and power system.

**13. Television Engineering :** Picture tube construction and working principle. Deflections Camera tubes, Basic T.V. system. Scanning, Synchronization, Composite Video Signals,

aspect ratio, resolution, flickering, pictures, sound broad casting in F.M., V.H.F. and U.H.F. Channels, typical response of video I.F. amplifiers, use of wave traps, video amplifiers, nature of video signals. Sync Pulses and blanking pulses in the video signals, differentiating circuit used for pulse separation. Horizontal deflection principle.
Principle of video cameras, video cassette recorder. Principle of closed circuit T.V. system. Video Conferencing

**14. Radars and Landing systems :** Principles of operation of Radar, Radar range equation, modification of Radar range equation considering receiver noise and radar frequencies. Working of Pulsed radar, function of duplexer and modulator, Radar beacon. Principle of C.W radar, Doppler frequency shift, FMCW radar, FM altimeter, display systems, Basic principles of MTI radar and Tracking radar. Aircraft landing systems, ILS, GCA, ARSR and SRA.

**15. Control systems :** Transient and steady state response of control systems, effect of feedback on stability and sensitivity, Root locus techniques; Frequency response analysis, concepts of gain and phase margins, Constant-M and Constant-N Nichol's chart, Approximation of transient response from closed loop frequency response, Design of Control Systems, Compensators Industrial controllers.

**16. Telephone Systems:** PSTN telephone network, Local Loops, signals and noise in telephone systems, telephone instruments, FDM, Digital transmission, digital Local loops, EPABX, FAX, internet telephony. GSM and CDMA phone system
Multiplexing and multiple access techniques: digital subscriber line, Frequency Division multiplexing and access, Time division multiplexing and multiple access, spread- spectrum, Code division multiple access. Teleconferencing
Awarding of marks: For each question the candidate will be awarded full marks, if he darkened only one bubble corresponds to the correct answer. In case, the candidate has not darkened any bubble, he will be awarded zero mark for that question.

**b) For post code no. 17:**
**PAPER I: ENGLISH (DESCRIPTIVE TYPE)**

The candidate's understanding of the English language, its correct usage and his writing ability would be tested. Questions on short essay, comprehension, précis, letter writing, paragraph writing / report writing, translation from English to Telugu etc. would be included

**PAPER II: ARITHMETIC & TEST OF REASONING / MENTAL ABILITY (OBJECTIVE TYPE) (200 QUESTIONS)**

**Arithmetic:** It will include questions on problems relating to number system, simple interest, compound interest, ratio & proportion, average, percentage, profit & loss, time & work, work & wages, time & distance, clocks & calendars, partnership, mensuration etc.

**Test of Reasoning:** It will include questions of both verbal & non-verbal type and include question on analogies, similarities and differences, spatial visualisation, spatial orientation, problem solving, analysis, judgment, decision making, visual memory etc
**1. Computer Hardware:**

i) Computer Architecture: Fundamentals of Computers, PC Assembling, Installation, Trouble Shooting, Viruses.
ii) The Memory System: Memory Hierarchy, ROM, RAM, DRAM, Storage Devices,

Secondary memory and RAID and its Levels; Concepts of high speed memories, CPU, NIC cards.
iii) Computer Peripherals: Keyboard, Mouse, Video Cards, Monitors, Liquid Crystal Displays (LCD), Digital Camera, Sound Cards, Printers, Modems, Scanners, Power Supply and etc.

**2. Computer Software:**

i) Operating Systems: Computer fundamentals, DOS Commands, windows accessories & utilities.
ii) Windows: Windows Generations – Installation and maintenance, File management, Creating user accounts and passwords, Administrative tools, Control panels, Services, Settings, Multimedia, printers.
iii) Data Base Management, basic concepts, RDBMS, Data types, tables, views, transactions, concurrency, reports

**3. Application Software: (MS-Office)**

i) MS-Office: MS- Word : Basics, file operations, formatting & editing text, tables, inserting objects and page design, macros and mail merge, creating documents and printing.
ii) MS-Excel: Cell formatting, graphic objects and charts, database, pivot tables, data validation. Maths functions and calculations, templates, file protection and printing
iii) MS Power Point: Essential elements of presentation, creating and adding slides, format, design, layout, slide show presentations and printing.
iv) MS Access: Database, Tables, Data sheets, Queries, Forms, Date Entry and Editing. Reports.

**4. Networking & Security Management:**

**The Topologies – Types of Networks:** Local Area Networks (LAN), Metropolitan Networks (MAN), Wide Area Networks (WAN) – Firewall Policy, Packet filters, Application Gateway, Advanced authentication mechanism. Anti virus concepts, Encryption, VPN, Internet, Intranet

**Awarding of marks:** For each question the candidate will be awarded full marks, if he darkened only one bubble corresponds to the correct answer. In case, the candidate has not darkened any bubble, he will be awarded zero mark for that question.

## అనుబంధం 2

## ANNEXURE – II

## FORM FOR COMMUNITY, NATIVITY AND DATE OF BIRTH CERTIFICATE

Serial No.

S,C. District Code:

S.T. Mandal Code:

B.C. Village Code:

Certificate No:

COMMUNITY, NATIVITY AND DATE OF BIRTH CERTIFICATE

(1) This is to certify that Sri/Smt./Kum ________________________________________

Son/Daughter of Sri ________________________________________________________ of

Village/Town ______________________________ Mandal ____________________ District

_______________________ of the State of Andhra Pradesh belongs to _________________

Community which is recognised as S.C./S.T./B.C. sub-group _______________________

The Constitution (Scheduled Castes) Order, 1950

The Constitution (Scheduled Tribes) Order, 1950

G.O. Ms. No. 1793, Education, dated 25-09-1970 as amended from time to time (BCs) /

S.Cs., S.Ts. list ( modification) Order, 1956 S.Cs. and S.Ts. (Amendment) Act, 1976.

(2) It is certified that Sri/Smt./Kum ________________________________________ is a native

of ____________________________ Village/Town ________________________ Mandal

____________________ District of Andhra Pradesh.

(3) It is certified that the place of birth of Sri/Smt./Kum ___________________________ is

____________________________ Village/Town ________________________ Mandal

____________________ District of Andhra Pradesh.

(4) It is certified that the date of birth of Sri/Smt./Kum ___________________________ is day

________________ month _________________ year ____________ (in words)

__________________________________________________ as per the declaration given by his/her

father / mother / guardian and as entered in the school records where he/she studied.

Signature:

Date :

Name in Capital Letters:

Designation:

(Seal)

Explanatory Note: - While mentioning the community, the competent authority must mention the subcaste (in case of Scheduled Castes) and sub-tribe or sub-group ( in case of Schedules Tribes) as listed out in the S.Cs. and S.Ts (Amendment) Act, 1976.

అనుబంధం 3

ANNEXURE – III

APPLICATION CUM CERTIFICATE TO DECIDE THE CREAMY LAYER STATUS OF A PERSON BELONGING TO BC/OBC CATEGORY

1. Name of the Applicant:

2. Date of Birth:

3. Caste and Group:

(Certificate issued by the competent authority

should be enclosed)

4. Religion:

5. Address :

a) Present Address: ______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

b) Permanent Address: ______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

6. Occupation of the Applicant:

7. Name of the Father:

8. Date of Birth of Father:

9. PAN No. / TAN No. of the Father:

10. Name of the Mother:

11. Date of Birth of Mother:

12. PAN No. / TAN No. of the Mother :

## OCCUPATION / INCOME / WEALTH STATUS OF PARENTS AND FAMILY

| | Father | Mother |
|---|---|---|
| **A) Constitutional posts** | | |
| i) Holding / held any Constitutional post | | |
| ii) If yes, Name of the post holding / held | | |
| **B) Government Employment** | | |
| i) Holding / held any Government Employment | | |
| ii) If yes, Employment under Central Govt. / State Govt. / Public Sector Undertaking | | |
| iii) Designation of initial appointment | | |
| iv) Status of initial appointment (Group-I or II or III or IV) | | |
| v) Designation of present post held and status of the post | | |
| vi) If the initial appointment is of Group II Category and the individual was promoted to Group-I category, date of promotion and age at which promoted to Group-I category | | |
| **C) Military/Paramilitary forces** | | |
| i) Designation of the post holding or held | | |
| ii) Is the post holding or held Is equivalent to Colonel or above | | |

**D) Land holdings possessed by the family (Father, Mother and unmarried children)**

i) Extent of double crop irrigated land

i) Extent of single crop irrigated land

ii) Extent of unirrigated / dry land

iii) Nature of Crops / Plantations raised

iv) If the entire land possessed by the family is irrigated land, does the extent of irrigated land exceed 85% of the Ceiling limit as per Land Ceiling Act:

v) If the land possessed by the family is both irrigated and unirrigated land and after conversion of unirrigated land into irrigated land on the basis of conversion formula, does the extent of irrigated land so obtained exceed 80% of the Ceiling Limit as per Land Ceiling Act.

vi) If the plantations like Rubber, Coffee, Tea etc. are raised, the annual income from them during last three years.

**E) Income from other sources - Private employment, Professional Services, Business, Commerce, Rents etc.**

i) Sources of income to the Family with full details of source:

Private employment

Professional Services

Business

Commerce

Rents

Others

ii) The annual income during last three years year wise:

(enclose income tax returns)

**F) Wealth Tax for having vacant land and / or building (s) in urban areas and urban agglomeration**

i) Location of property and value

ii) Details of property

iii) Use to which it is put

iv) Whether Wealth Tax is being paid and Tax paid per annum

## DECLARATION BY THE APPLICANT AND PARENTS OF THE APPLICANT

It is certified that the above mentioned particulars are true to the best of our knowledge and belief.

Signature of Mother          Signature of the Father          Signature of the Applicant

## CERTIFICATE BY THE ISSUING AUTHORITY

The particulars mentioned above have been verified and found that

a) The applicant does not come under creamy layer of BCs/OBCs under any of the categories.

b) The applicant comes under creamy layer of BCs/OBCs under the category of __________ (A/B/C/D/E/F) mentioned above

Signature of the Issuing Authority

అనుబంధం 4

ANNEXURE – IV

## CHILDREN OF POLICE PERSONNEL (CPP) CERTIFICATE

This is to certify that Sri / Smt. /Kum. ___________________________________ residing in House No. ________________, ___________________street _______________ Village, _______________________ Mandal, _________________ district/ town/city is the son / daughter of Sri / Smt _____________________________________ who is / was in the service of the A.P. Police Department.

2. The candidate's parent was enrolled on ____________ in the A.P. Police Department in the rank of _____________________ in ____________________ unit and is in service / retired / died in the rank of _____________________ in __________________________ unit as on **01-09-2016.**

3. The candidate's parent does not fall under any of the following categories

a) Compulsorily retired

b) removed from service

c) dismissed from service

Signature and Designation of
Unit Officer with seal

Date: